
స్వామి వివేకానంద స్ఫూర్తి...
రోజుకో సూక్తి

## జనవరి 1

నా ఆశయాన్ని క్లుప్తంగా కొన్ని మాటల్లో చెప్పవచ్చు.
అదే మానవకోటికి వారిలోని దివ్యత్వాన్ని గూర్చి బోధించి,
వారి జీవిత ప్రతికార్యకలాపంలోనూ ఆ శక్తిని
ఎలా అభివ్యక్తం చేయాలో ప్రబోధించడమే.



ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి వ్యక్తుల చరిత్రే ప్రపంచ చరిత్ర. ఆ విశ్వాసం వ్యక్తిలోని దివ్యత్వాన్ని వ్యక్తపరుస్తుంది. మీరు ఏదైనా సాధించగలరు. ఆ అనంతశక్తిని అభివ్యక్తం చేయడానికి వలసినంత ప్రయత్నం చేయనప్పుడే మీరు విఫలమవుతారు. ఎప్పుడైతే మనిషిలో నమ్మకం సన్నగిల్లుతుందో అప్పుడు మరణం ఆసన్నమౌతుంది.

ఆత్మవిశ్వాసం ద్వారా సర్వం సాధించగలం.

ఈ విషయం స్వీయ జీవితంలో నాకు అనుభవానికి వచ్చింది.

మీరు సింహాలు, మీరు పరిపూర్ణులు, పవిత్రులు, అనంతాత్ములు.

విశ్వంలోని శక్తి అంతా మీలో ఉంది. ఎందుకు విలపిస్తావు మిత్రమా?

ఆదర్శం గల వ్యక్తి వెయ్యి తప్పులు చేస్తే,
ఏ ఆదర్శం లేని వ్యక్తి ఏభై వేల తప్పులు చేస్తాడనడం నిస్సంశయం.
కాబట్టి ఒక ఆదర్శం కలిగివుండడం మంచిది.

సత్సంకల్పం, నిష్కాపట్యం మరియు అఖండప్రేమ అనేవి ప్రపంచాన్ని జయించగలవు.

ఈ సుగుణాలు ఉన్న ఒక్క వ్యక్తి లక్షలకొద్ది కపటుల,

పశుసమానుల కుతంత్రాలను నశింపచేయగలడు.

శీల సంపదను వృద్ధిచేసి, మనోబలాన్ని పెంపొందించి బుద్ధిని వికసింపజేసి, స్వశక్తిలో విశ్వాసాన్ని పెంచే విద్యే మనకు కావలసింది.

వేయి ఓటములనైనా ఓర్చుకొని,

పట్టువదలకుండా ప్రయత్నించినప్పుడే సద్గుణాలను,

శీలసంపత్తిని సమకూర్చుకోగలం.

అత్యున్నతమైన లక్ష్యాన్ని చేపట్టండి,

దాన్ని సాధించేందుకు మీ జీవితాన్నంతా  ధారపోయండి.

బాహ్యప్రపంచాన్ని జయించడం ఘనకార్యమే.

కానీ అంతఃప్రపంచాన్ని వశం చేసుకోవడం విరోచితమైన పని.

“కాదు, నాకు చేతకాదు” అని ఎన్నడూ అనవద్దు. మీరు అనంతులు.
మీ స్వభావంతో (నిజ స్వరూపం) పోల్చితే దేశకాలాలు అన్నీ అల్పమై తోస్తాయి.
మీరు సర్వశక్తి సంపన్నులు, దేనిని చేపట్టితే దానిని సాధించగలరు.

ప్రతి పని ఈ మూడు దశలను దాటాలి -
అవహేళన, వ్యతిరేకత, తరువాత ఆమోదం.

పరిస్థితులు అనేవి మనిషి ఆధీనంలో లేనివి.
కానీ మనిషి ప్రవర్తన మాత్రం అతని స్వశక్తిపైనే ఆధారపడి ఉంటుంది.
కాబట్టి ఎవరి ప్రవర్తనకు వారే బాధ్యులు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Swami+Vivekananda+Sphoorti+Rojuko+Sukti**

* * *